# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,

**తేదీ : 06 సెప్టెంబర్, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటు, స్వచ్ఛంధ సంస్థలకు అప్పగించరాదని కోరుతూ...**

రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు, స్వచ్ఛంధ సంస్థలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఈ నిర్ణయం వల్ల సుమారు 85 వేల మంది మహిళలు ఉపాధిని కోల్పోతారు. 15 సంవత్సరాల నుండి బిల్లులు సకాలంలో చెల్లించకపోయినా, వంటషెడ్లు ఇతర సదుపాయాలు సక్రమంగా లేకపోయినా అప్పులు చేసి, అనేక కష్టనష్టాలకోర్చి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారు. తమ పర్యవేక్షణలో పిల్లలకు మెనూ ప్రకారం భోజనాన్ని సక్రమంగా అందజేశారు. చాలీ చాలని వేతనాలతో కూడా ఎంతో బాధ్యతాయుతంగా పని చేశారు. అటువంటి వారిని కాదని ఇస్కాన్, అక్షయ పాత్ర, నాంది, బద్ధవరపు ట్రస్టు వంటి ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడం సరి కాదు. ఈ స్వచ్ఛంధ సంస్థలు అందజేసే భోజనం నాణ్యతపై ఎవరి పర్యవేక్షణ లేదు. కొన్ని సంస్థలు గుడ్లు సరఫరా చేయడం లేదు. మరలా దానికి మిడ్డేమీల్స్ కార్మికులే బాధ్యత తీసుకోవలసి వస్తుంది. ఇన్ని షరతులతో ఆ సంస్థలకు పథకాన్ని అప్పగించడం వలన విద్యార్థులకు సరైన ఆహారం అందడం లేదు.

ఒక వైపు మహిళా సాధికారత గురించి మాట్లాడుతూ, మరోవైపు వేలాదిమంది మహిళల ఉపాధిని దెబ్బ కొట్టడం సరైంది కాదు. మహిళల అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన డ్వాక్రా గ్రూపులు ఇప్పటి వరకు శానిటేషన్ విభాగం, మధ్యాహ్న భోజన పథకాలలో తప్ప మరే ఇతర రంగాలలోను చెప్పుకోదగ్గ ఫలితం పొందలేదు. కాగా ఇప్పుడు వారికి ఉన్న అవకాశాలను కూడా తీసివేయడం వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీస్తుంది. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు, స్వచ్ఛంధ సంస్థలకు అప్పజెపుతూ ఇచ్చిన 927753 మెమోను తక్షణం ఉపసంహరించుకోవాలని, కార్మికుల ద్వారానే కొనసాగించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంటు కార్మికులుగా గుర్తింపుకార్డులు ఇవ్వాలని కోరుతున్నాము. అదే విధంగా మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వమే పాఠశాలల్లో గ్యాస్ సబ్సిడీపై సరఫరా చేయాలి. ఇతర రాష్ట్రాల్లోలాగే మన రాష్ట్రంలో వారికి కూడా వేతనాలు 5000/–కు, మెనూ చార్జి 10/–లకు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పై సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి